# సూర్య

శనివారం13 జనవరి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# పేదల పక్షపాతి సీఎం జగన్ మోహన్ రెడ్డి





### ఆదరించండి అభివృద్ధి చేస్తాం. వేమిరెడ్డి,మేకపాటి

**ఉదయగిరి మేజర్ న్యూస్.** రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కష్టపడి వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపునకు పాటుపడాలని రాజ్యసభ సభ్యులు నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు దళిత పట్టణంలోని వైరస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం బైక్ ర్యాలీతో ఉదయగిరి పాత పంచాయతీ బస్టాండ్ లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూఎన్నికల్లో గెలుపొందితే ఉదయగిరి మెట్ట ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని హామీ ఇచ్చారు సీఎంగా జగన్మోహన్రెడ్డిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి

మిగతా 2లో

## అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

**-జిల్లా రెవెన్యూ అధికారి లవన్న**



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి యస్.లవన్న అన్నారు .శుక్రవారం ఆయన ఎన్నికల నోడల్ అధికారులు, కోఆర్డినేటింగ్ అధికారులు, సపోర్టింగ్ అధికారుల నియామకం కోసం జిల్లా అధికారులతో చర్చించారు. ఎన్నికలు సక్రమంగా శాంతియుతంగా పగడ్బందీగా నిర్వహించడానికి అనువుగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్, మ్యాన్ పవర్, ఎం

మిగతా 2లో

## సూళ్లూరుపేటలో కిలివేటి హ్యాట్రిక్ విజయం తథ్యం.

**సంజీవయ్య అభ్యర్థిత్వం ఖరారుపై నాయకుల హర్షం.**

**జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు.విజయవాడ కనకదుర్గమ్మకు పూజలు.**



**నాయుడుపేట మేజర్ న్యూస్**సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య హ్యాట్రిక్ విజయం తథ్యమని నియోజకవర్గ నాయకులు పలువురన్నారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా మూడోసారి సంజీవయ్య అభ్యర్థిత్వం ఖరారు కావడంతో విజయవాడ కనకదుర్గమ్మకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,ఎన్డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పలువురు నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి కార్యాలయంలో కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో సమన్వయంతో,కష్టపడి పనిచేసి కిలివేటి సంజీవయ్యను గెలిపించుకుని హ్యాట్రిక్ విజయం సాధిస్తామని మేజర్ న్యూస్ కు తెలిపారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన పలువురు నాయకులుుు-సంజీవయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముచ్చటగా మూడోసారి వైసీపీ అభ్యర్థిగా కిలివేటి.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**సూళ్లూరుపేట నియోజకవర్గానికి, మూడోసారి కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్యని అధిష్టానం ప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన అనుచరులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. కొంతమంది ముఖ్య నాయకులు గుంటూరు జిల్లా తాడేపల్లి కి చేరుకుని అభినందనలు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగానే నాయుడుపేట కు చెందిన. పిఎంఆర్ ఎర్త్ మూవర్స్ అధినేత పోచారెడ్డి మహేష్ రెడ్డి(పి.యం.ఆర్.), వైఎస్ఆర్ సీపీ నాయకులు ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి తో కలిసి.. గుంటూరులో. కిలివేటి సంజీవయ్యని మర్యాదపూర్వకంగా కలిశారు.ముచ్చటగా మూడోసారి కూడా సుళ్ళూరుపేట నియోజకవర్గానికి.. అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని, నియోజకవర్గ స్థాయిలో అందరూ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ప్రజలతో మమేకమవుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రాబోవు ఎన్నికల్లో

మిగతా 2లో

## కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**-జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.**

**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా నెల్లూరు జిల్లాలో ఎవరైనా పేకాట, కోడిపందేలు, అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించవద్దని, కోడి పందేలు నిర్వహించినా, పాల్గొన్నా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రత్యేక బృందాలతో ఆయా ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సంప్రదాయ క్రీడలలో పాల్గొని ఇంటిల్లిపాది సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు.ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలు గానీ, కోడిపందాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తే డయల్ 112 కు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. మూగ జీవాలను హింసిస్తే, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాలిటీ టూ యానిమల్స్ యాక్ట్-1960 కింద కేసులు నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేశామని, అసాంఘిక కార్యక్రమాల జోలికెళ్లకుండా ఉండాలని పేర్కొన్నారు.

# ముచ్చటగా మూడోసారి వైసీపీ అభ్యర్థిగా కిలివేటి.



కూడా రాష్ట్రస్థాయిలో అత్యధిక మెజార్టీ సాధించి మంత్రిగా కూడా స్థానం సంపాదించాలని వారు తమ ఆకాంక్షను తెలుపుతూ కిలివేటి సంజీవయ్యకు అభినందనలు తెలియజేశారు. అనంతరం విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కిలివేటి సంజీవయ్యతో కలిసి అమ్మవారి ఆశీర్వచనాలు కూడా అందుకున్నారు. కనకదుర్గమ్మ ఆశీర్వాద బలంతో మూడోసారి టికెట్ సాధించిన కిలివేటి సంజీవయ్య అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని వారు మొక్కుకున్నట్లుగా తెలిపారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు జిల్లా నాయకుల సంఘీభావం.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**గత 32 రోజులుగా నాయుడుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు సిఐటియు జిల్లా నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఈరోజు 32 రోజులు అంగన్వాడీ నిరసనలు తెలియజేస్తున్న ఈ ప్రభుత్వ మొద్దు నిద్ర పోతుందని అంగన్వాడీలు సమ్మె చేపట్టినప్పటి నుండి జగన్మోహన్ రెడ్డి ఈ సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి మొదట అంగన్వాడి స్కూల్ లకు తాళాలు పగలగొట్టించారు, తర్వాత ఉద్యోగాలు తొలగిస్తామంటూ భయపెట్టారు, తర్వాత ఎస్మా చట్టం అంటూ భయపెడుతున్నారని విమర్శించారు. ఎప్పుడు మండలాలలో ఉన్న రాజకీయ నాయకులు అధికారులు అంగన్వాడీలను డ్యూటీకి పంపించే బాధ్యత తీసుకోవాలని ఒత్తులు చేస్తున్న, అంగన్వాడీలు భయపడకుండా సమ్మె కొనసాగిస్తున్నారంటే అంగన్వాడీలకు సిఐటియు ప్రజా సంఘాలు ప్రతిపక్ష పార్టీలు ప్రజలు ఇస్తున్న నైతిక మద్దతు అని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీలు 1లక్ష 30 వేల మంది అంగనవాడి లు కాదని,పిల్లల పేరెంట్స్ 3 లక్షల మంది మద్దతు ఇస్తున్నారని, అందుకని



ఈరోజు 32 రోజులు కావస్తున్నా అంగన్వాడి కార్యకర్తలు చెక్కుచెదరకుంట పోరాటం చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ పుల్లయ్య, జిల్లా కార్యదర్శులు పి గురవయ్య, శివకవి ముకుంద, జిల్లా కమిటీ సభ్యులు మునిరాజు, ప్రాజెక్టు ఎన్ శ్యామలమ్మ, నాగమ్మ, వాణి, సంధ్యా, వి శ్యామలమ్మ తదితరులను పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీలు.

### న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన డాక్టర్ జి వి బి మురళీకృష్ణ.

**ముత్తుకూరు, జనవరి 12 (మేజర్ న్యూస్)** సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహణ సాగింది. న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ జ్యోతిష్య శిరోమణి డాక్టర్ జి వి మురళీకృష్ణ వ్యవహరించినారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ముత్తుకూరు, వనిత ముత్తుకూరు వారు ఈ కార్యక్రమాన్ని జరిపించారు. సంతూర్ సౌజన్యంతో సాగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు హాజరై అనేక కోణాల్లో ముగ్గులు వేశారు. పోటీలకు 50 మంది మహిళలువిచ్చేశారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ పేర్ల సత్యనారాయణ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చందా వెంకటస్వామి, రీజియన్ చైర్మన్ , ఆరవైశ్య సంఘం అధ్యక్షులు గుడివాడ ఉమామహేశ్వర రావు, జోన్ చైర్మన్ చందా వెంకటేశ్వర్లు, క్లబ్ పి ఎస్ టి



లు చెక్కా శ్రీనివాసులు, కనిశెట్టి సుబ్బయ్య, సోమిశెట్టి అల్లురయ్య, వనితా క్లబ్ పి ఎస్ టి లు గుడివాడ సుజాత, సరాబు రమాదేవి, పైడా అనీల, గౌరవాధ్యక్షులు ఓలేటి సత్యనారాయణ,సంతూర్ ప్రతినిధులు మనోజ్ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు .

# జనసేన నేతలతో కోటంరెడ్డి సోదరులు భేటీ.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు శుక్రవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు జనసేన జిల్లా నేతలతో ఆత్మీయంగా భేటీ అయ్యారు. జనసేన కార్యాలయంకు కోటంరెడ్డి సోదరులు చేరుకోగానే జనసేన జిల్లా చెన్నారెడ్డి మను క్రాంత్ రెడ్డి, నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గి శెట్టి సుజయ్ బాబు తదితరులు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జనసేన నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. టిడిపి- జనసేన నేతలు, కార్యకర్తలు మరింత కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది స్థానాల్లో టిడిపి - జనసేన కూటమి విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తమ వంతు సహకారం ఉంటుందన్నారు. నెల్లూరు రూరల్ లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమర్ధవంతంగా పనిచేస్తూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కొట్టే వెంకటేశ్వర్లు, షేక్ ఆలియా, కరీం,



ఉదయ్, పవన్ యాదవ్ , జగదీష్ రెడ్డి , భీమాయ , శ్రీనివాసులు , షకీర్ , షానవాజ్ , నాగరాజు టిడిపి నేతలు రాజా నాయుడు, పెంచలనాయుడు, ఇందుపూరు శ్రీనివాసరెడ్డి, జలదంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతిసీఎం జగన్ మోహన్ రెడ్డి



రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి సేవాగుణం కలిగిన మంచి మనస్సున వ్యక్తి అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో పథకాలను అమలు చేసి లబ్ధి కలిగేలా చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలంటే రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఆదరించాలన్నారు. ప్రజలు తమపట్ల చూపుతున్న అభిమానానికి రుణపడి ఉంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని గెలిపించాలని కోరార. రాబోవు ఎన్నికలు దేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ వైపు దేశం మొత్తం చూస్తుందన్నారు ఈ ఎన్నికలు పెత్తందారులకు పేదవారికి మధ్య జరిగే ఎన్నికలన్నారు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు

**అమృతధార వాటర్ ప్లాంటు ప్రారంభం.**

మండలంలోని కుర్రపల్లి గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమృతధార వాటర్ ప్లాంట్ను వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, మేకపాటి రాజగోపాల్రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్ల ఏర్పాటును 2017లో ఉదయగిరి నుంచే ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో 30 వరకు ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. ప్లాంట్ల నిర్వహణ మొత్తం ఫౌండేషన్ చూసుకుంటుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా రైతులు సీతారామపురం-దుత్తలూరు మార్గంలో ఏర్పాటు చేస్తున్న ఎనోచ్ 167-బీజీ జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న తమ భూములకు పరిహారం తక్కువగా ఇస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టరు మాట్లాడి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. అలాగే ఉదయగిరిలో మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి నివాసంలో నియోకవర్గ పార్టీ పరిశీలకుడు కె.ధనుంజయరెడ్డితో కలిసి ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో నాయకులందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు జి. ఓబుల్రెడ్డి, సర్పంచి కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ చిరంజీవిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, మాజీ జడ్పీటీసీ గురవారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అలీఅహమ్మద్, మండల ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్య, నాయకులు పాముల రమణయ్య, అల్లూరురాజు, మూలె సుబ్బారెడ్డి మూల హక్కుల రెడ్డి గడియాల్చి ఎస్ దాన్ని ముత్తుజా హుస్సేన్ పలు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

సి ఎం సి ,మైక్రో అబ్జర్వర్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ ,వెబ్ క్యాస్టింగ్, సింగిల్ విండోడెస్క్ తదితర ఎన్నికల విధుల నిర్వహణ కోసం అధికారుల నియామకంపై జిల్లా అధికారులతో చర్చించి కసరత్తు చేశారు.ఈ సమావేశంలో నుడా వి సి బాపురెడ్డి ,జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి పి డి ఆర్ డి ఎ సాంబశివరెడ్డి ,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి చందర్ ,ఆర్టీసీ ఆర్ఎం శేషయ్య, డీఈవో గంగా భవాని, డీసీవో సుదా భారతి,పిడి ఏ పి ఎం ఐ పి శ్రీనివాసులు ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష పూజలు.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని యాగ మండపంలో శ్రీ చండీ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. విశేష రూపంలో కొలువైన అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. రాహుకాల దీపాలు వెలిగించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.

## వి పి ఆర్ ఫౌండేషన్ విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం నేరేడుపల్లి గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ మరియు గ్రామ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం జరిగింది అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి భయపరెడ్డి విజయకృష్ణారెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేమిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 125 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని అవన్నీ కూడా సక్రమంగానే నిర్వహింపబడుతున్నాయని తెలిపారు అదే విధంగా జిల్లాలో మొదటగా ఉదయగిరి నియోజకవర్గం లోని వాటర్ ప్లాంట్ ను ప్రారంభించామని ఆయన తెలిపారు గ్రామీణ ప్రాంతాలలో ఫ్లోరైడ్ బారి నుండి ప్రజలను కాపాడేందుకు శుద్ధి జల సరఫరాను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు నియోజకవర్గ ప్రజలు ఎంతో మంచివారిని సహృదయం కలిగిన వారిని కొనియాడారు ప్లాంట్లలో ఎలాంటి మరమ్మత్తులకు గురైన మా ఫౌండేషన్ ద్వారా పరిష్కరిస్తామని దీని నిర్వహణ జాగ్రత్తగా చేయాలన్నారు రాబోయే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్నారని అదేవిధంగా ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉంటారని మీ అందరి ఆశీస్సులతో మాకు ఘన విజయం వచ్చేలా చూడాలన్నారు సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం పై ఉన్న అభిమానంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలను అనారోగ్యాల నుండి కాపాడేందుకు శుద్ధిజల ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారని ఆయనకు మనం ఎంతో రుణపడి ఉండాలని ఆయన తెలిపారు కొన్ని ప్రాంతాలలో ఫ్లోరిన్ వల్ల ప్రజలు అనేక విధాలుగా చిన్న వయసులోనే కాళ్లు వంకర్లపోవడం నడుము సక్రమంగా లేకపోవడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ బాధల నుండి మన ప్రాంత వాసులను రక్షించేందుకు ఆయన అన్నివేళలా సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు ఉదయగిరి ఎమ్మెల్యేగా నేను పోటీ చేస్తున్నానని ఎంపీగా ప్రభాకర్ అన్న పోటీలో ఉంటారని కావున మా ఇద్దరినీ మీ అందరి ఆశీస్సులతో ఆదరించాలని కోరారు వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావాలంటే ఎమ్మెల్యేలుగా మేము గెలవాలని అప్పుడే ఆయన ముఖ్యమంత్రి సీట్లు కూర్చోగలరన్నారు కావున మీ చల్లని దీవెనలు శ్రీరామరక్షగా ఉంటాయని తెలిపారు అనంతరం వీరిద్దరిని శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు గ్రామస్తులు అడిగిన సమస్యలను త్వరలోనే పరిశీలిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచి ఎన్ సుజనా జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసుల రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు ధనుంజయ రెడ్డి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి పల్లాల కొండారెడ్డి రూప్ కుమార్ యాదవ్ చేజర్ల సుబ్బారెడ్డి మద్దూరి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మద్దూరి బాలకృష్ణారెడ్డి జె సి ఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి బండి కృష్ణారెడ్డి మండాది గోవిందరెడ్డి కొండపల్లి రమేష్ నాయుడు అంకినపల్లి నరసింహారెడ్డి గోపిరెడ్డి రమణారెడ్డి పల్లా పురుషోత్తం పల్లా మధు ఎన్ రాయుడు కే వెంకటేశ్వర్ రెడ్డి షేక్ తాడిచెట్ల కాలేశా షేక్ నజీర్ భోజనపు గోపి వనిపెంట వెంకటసుబ్బారెడ్డి ఎమ్ రాజారెడ్డి జూపల్లి రాజారావు బి జయంత్ రెడ్డి కాటం రమణారెడ్డి ఎల్ శ్రీనివాసులు రెడ్డి పంచాయతీ ఈవో బి శ్రీనివాసరెడ్డి షేక్ రఫీ పి శివారెడ్డి వంశీ ఎల్ సుధాకర్ రెడ్డి చీమల హజరత్ రెడ్డి కావలి డిఎస్పి వెంకటరమణ సిఐ ఫిరోజ్ స్థానిక ఎస్సై కోటిరెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు స్థానిక నాయకులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు

## శ్రీ వెంగమాంబ గిరిజన కాలనీవాసుల పిల్లలకు బట్టలు వితరణ



**వింజమూరు దుత్తలూరు మేజర్ న్యూస్** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో శ్రీ వెంగమాంబ గిరిజన కాలనీలో నివసిస్తున్న పిల్లలకు ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల ఫోరం ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు పామూరు సేవా భారతి పాబోలు శివ దాతలసహకారంతో కొత్త బట్టలను సేకరించిఈరోజు శుక్రవారం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కదిరి రంగారావు ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్

రాష్ట్ర యానాదుల మహా కూటమి మహిళ అధ్యక్షురాలు నూతలపాటి జయలక్ష్మి చుండి హరిగోపాల్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కమిటీ మెంబర్ కిషోర్ ఆర్ఎస్ఎస్ ప్రతినిధి వింజమూర్ ఖండ వారి చేతుల మీదుగా శ్రీ వెంగమాంబ యానాది కాలనీ పిల్లలకు దుస్తులు అందజేశారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నభారతీయ జనతా పార్టీ కన్వీనర్ కదిరి రంగారావు మాట్లాడుతూ మేకపాటి మాల్యాద్రి నాయుడు కాలనీవాసులకు చేస్తున్న సేవలు ఎనలేనివని,

వారు చేస్తున్న సేవలకు మీరు కృతజ్ఞతా భావంతో నడుచుకుంటూ మీరు వృద్ధిలోకి రావాలని అన్నారు. తదుపరి యానాదుల మహాకూటమి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూతలపాటి జయలక్ష్మి మాట్లాడుతూ,

ఆంధ్రప్రదేశ్లో యానాదులు చాలా వెనుకబడి ఉన్నారని, వారిని ముందుకు నడిపించే వారే కరువయ్యారని అన్నారు. అలాంటిది మీకు ముందుండి నడిపిస్తున్నమేకపాటి మాల్యాద్రి నాయుడు కి నిజంగా

మేము మా యానాదుల తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

చివరిగా వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్ మాట్లాడుతూ ముందుగా మేకపాటి మాల్యాద్రి నాయుడు గారు చేస్తున్న సేవలను అభినందించారు. యానాదులు చాలా వెనుకబడి ఉన్నారని, వారికి మానవతా దృక్పథంతో మాల్యాద్రి నాయుడు గారు చేస్తున్న సేవలకు గాను మీలో మార్పు తెచ్చుకొని, చైతన్యవంతులుగా మీరు తయారవ్వాలని అన్నారు వినియోగదారులు మోసపోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి కాలనీవాసులకు తెలియజేశారు.

## ఆర్ ఎస్ ఆర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు.



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా రంగోలి ముగ్గుల పోటీలను బీటెక్ విద్యార్థినిలకు, అధ్యాపకులకు మరియు అధ్యాపకేత్తర సిబ్బందికి విడివిడిగా రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ రంగోలి పోటీలో ప్రథమ బహుమతిని ఎస్. హర్షిత సెకండ్ సి. ఎస్. ఈ. సాధించగా ద్వితీయ బహుమతిని వై. వసుధ ఫస్ట్ ఈసీఈ సాధించారు. తృతీయ బహుమతిని కే. రాజేశ్వరి సెకండ్ సి. ఎస్. ఈ. సాధించగా ఐదు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో న్యాయ నిర్ణేతలగా సీనియర్ ఉపాధ్యాయులు అయినా లక్ష్మి, శ్రీలక్ష్మి, గాయత్రిలు న్యాయ నిర్ణేతలగా వ్యవహరించి ప్రథమ ద్వితీయ తృతీయ కన్సిలేషన్ బహుమతులకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఏ కిరణ్ కుమార్ వై కిరణ్ కుమార్ అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సేవలకు తగ్గ గుర్తింపు ఇవ్వాలి-ఏ పి ఎం రత్నయ్య



**కోట, మేజర్ న్యూస్**మా సేవలకు తగ్గ గుర్తింపు ఇవ్వాలని వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం రత్నయ్య పేర్కొన్నారు. సెర్ఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండలంలోని వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయ సీసీలు, ఏపీఎంలు, నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం రత్నయ్య మాట్లాడుతూ ఏళ్ల తరబడి సెర్ఫ్ లో పనిచేస్తున్నా.. ఇంకా కాంట్రాక్టు ఉద్యోగులుగానే ఉన్నామని ఎప్పటికైనా రెగ్యులరైజ్ చేయకపోతారా అనే ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు .పే స్కేల్ అమలు చేయాలని, కారుణ్య నియామకాలుచేపట్టాలని ,రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 కు పెంచాలని ,అర్హులైన అందరికీ ప్రమోషన్స్ కల్పించాలని, సెర్ఫ్ ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యలపై స్పందించాలని ఏపీఎం రత్నయ్య కోరారు.

## చెంబేడులో ఘనంగా యువ దినోత్సవం వేడుకలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని చెంబేడు గ్రామంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు వైసీపీ మండల కన్వినర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.యువతే దేశ భవిష్యత్తు మరియు స్వామి వివేకానంద ఆలోచనలు మరియు ఆదర్శాల గురించి దేశంలోని యువతకు అవగాహన కల్పించడమే జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రధాన లక్ష్యం.అందువల్ల ఆయన జన్మదిన సందర్భంగా జాతీయ యువ దినోత్సవం వేడుకలు జరుపుకుంటారు.ఈ సందర్బంగా చెంబేడు గ్రామంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహనికి పూలమాలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు బెల్లపు వెంకటరాఘవ రెడ్డి,స్థానిక సర్పంచ్ పిన్నాబత్తిన ధర్మయ్య, సచివాలయం కన్వినర్ శ్రీపురం మునిరాజ, ఉపాధ్యాయులు,గ్రామంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, JULIE SANJAY JAIN W/o. SANJAY KUMAR Resident of D.No. 14-1-225, Devi Reddy Vari Street, Kapu Street, Nellore, SPSR Nellore Dt.(A.P) Parents of SANJAY JAIN MEET S/o. SHANTILAL SANJAY KUMAR (Old Name) Bearing passport No. R9318327 declare that my son name has changed to **MEET SANJAY JAIN S/o. SANJAY KUMAR (New Name).**

**CHANGE OF NAME**

I, SHANTILAL SANJAY KUMAR (Old Name) resident of D.No. 14-1-225, Devi Reddy Vari Street, Kapu street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **SANJAY KUMAR S/o SHANTILAL (New Name).**

**CHANGE OF NAME**

I, JULIE (Old Name) resident of D.No. 14-1-225, Devi Reddy Vari Street, Kapu street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **JULIE SANJAY JAIN W/o SANJAY KUMAR (New Name).**

**CHANGE OF NAME**

I, SANJAY KUMAR REET S/o SANJAY KUMAR (Old Name) Bearing Passport No. R9320846 resident of D.No. 14-1-225, Devi Reddy Vari Street, Kapu street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **REET SANJAY JAIN S/o SANJAY KUMAR (New Name).**

**CHANGE OF NAME**

I, SANJAY (Old Name) resident of D.No. 14-1-225, Devi Reddy Vari Street, Kapu street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **SANJAY KUMAR S/o SHANTILAL (New Name).**

## సెలవుల్లో తరగతులు నిర్వహించేవారిపై చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సెలవుదినాల్లో విద్యాసంస్థలవారు తరగతులు నిర్వహించడం సమంజసం కాదని, అలాంటి వారిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు మండల ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష, కార్యదర్శులు ఖాదర్‌బాషా, ఎన్.చక్రిలు డిమాండ్ చేశారు. పండుగ సెలవులు కావడంతో వారు తమ యూనియన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని పలు విద్యాసంస్థలను పరిశీలించారు. ఎవరూ సెలవుల్లో తరగతులు నిర్వహించరాదని వారికి సూచించారు. సెలవుల్లో తరగతులు నిర్వహించడం విరుద్ధమని , అలా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించినా కొందరు తరగతులు నిర్వహించడం సబబుకాదన్నారు. స్థానిక శ్రీనివాసాస్కూల్లో తరగతులు నిర్వమిస్తుండగా వారు అడ్డుకోగా యాజమాన్యం వాదనలకు దిగి దాడిచేసేంతగా వ్యవహరించారు. ఈసందర్భంగా ఖాదర్‌బాషా, చక్రిలు మాట్లాడుతూ అధికారులు వెంటనే విద్యాసంస్థలను తనిఖీ చేయాలని, సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## అంగన్‌వాడీ అభ్యర్థులకు కాల్‌లెటర్స్ -సిడిపివో సునీలత



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళాల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు దరఖాస్థులు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలంటూ కాల్‌లెటర్లను శుక్రవారం ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత అందజేశారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల19వతేదీన ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని, అభ్యర్థులు హాజరుకావాలని ఆమె కాల్‌లెటర్ల ద్వారా కోరారు. ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్‌వాడీ కార్యకర్త, రెండు అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీలున్నాని, ఆ ఖాళీల భర్తీకిగా తామిచ్చిన నోటిఫికేషన్ మేరకు పలువురు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, వారు ఇంటర్వ్యూలకు హాజరుకావాలంటూ కాల్‌లెటర్స్ ఇచ్చామని సిడిపివో సునీలత పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, కస్తూరి, విజయలక్ష్మి, రమాదేవి, సురేఖ, పద్మావతి, సుబ్బరత్నమ్మలు పాల్గొన్నారు.

## నూతన సీఐ జగన్మోహన్ రావు ను సన్మానించిన బిజెపి నేతలు.



**నాయుడుపేట, ( మేజర్ న్యూస్):**నాయుడుపేట రూరల్ నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ జగన్మోహన్ రావు ను స్థానిక బిజెపి నేతలు ఘనంగా సన్మానించారు. శుక్రవారం నాయుడుపేట రూరల్ సిఐ కార్యాలయంలో సీఐ జగన్మోహన్ రావును బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొల్ల కాయల విజయభాస్కర్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పాల సుబ్రహ్మణ్యం లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సీఐ జగన్ మోహన్ రావు కు శాలువాలు కప్పి సన్మానించారు.

# అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం విచారకరం





**-కొనసాగుతున్న సమ్మె**

**-సంతకాలసేకరణకు శ్రీకారం**

**-యుటిఎఫ్ సంఘీభావం, విరాళం**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని,వారిని నిర్లక్ష్యం చేయడం విచారకరమని, అంగన్‌వాడీలపట్ల కక్షసాధింపు విడనాడాలని సిపిఎం, సిఐటియు, యుటిఎఫ్ నాయకులు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్‌యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.ఆత్మకూరులో.అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె శు క్రవారానికి 32వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం తాము 31రోజులుగా నిరవధికసమ్మె చేస్తున్నామని, అయినా ముఖ్యమంత్రి స్పందించడంలేదని, కానీ అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయాల సిబ్బందిచేత విధులు నిర్వహింపబూనడం, ఈనెల5వతేదీనుండి విధుల్లో చేరకుంటే చర్యలని బెదిరించడం, తాజాగా ఎస్మాచట్టం ప్రయోగించడం, అనంతరం షోకాజ్‌నోటీసులు జారీచేసేలా నిర్ణయించడం, 10రోజులగడువు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామని చెబుతుండడం తదితర ఉద్యమ అణచివేతచర్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ పట్ల కక్షసాధింపు ధోరణి విడనాడి న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టుకమిటి ప్రధానకార్యదర్శి పి.రాధ, యుటిఎఫ్ జిల్లా,మండల నాయకులు శివప్రసాద్, హెచ్.మోహన్‌కృష్ణ, ఎం.గంగాధరం, ఖాదర్‌బాషా, రియాజ్, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, రైతుసంఘం మండల ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఇప్పటికే అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు పలికిన యుటిఎఫ్ నాయకులు శుక్రవారం శిబిరంలో పాల్గొని ప్రసంగించడంతోపాటు అంగన్‌వాడీల సమ్మె నిర్వహణ, శిబిరాల ఏర్పాటు తదితరాలకు 10వేల రూపాయల విరాళాన్ని అంగన్‌వాడీవర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి



పి.రాధకు అందజేశారు. ఉద్యమంలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కోటిసంతకాలసేకరణ కార్యక్రమాన్ని ఆత్మకూరులో అంగన్‌వాడీలు కార్యదర్శి రాధ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. స్థానిక సీనియర్ న్యాయవాది కె.వి.శేషారెడ్డి తొలిసంతకం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాజెక్టుపరిధిలో న్యాయవాదులు, మేధావులు, వివిధ ప్రజాసంఘాలు,ప్రజాప్రతినిధులు, ప్రజలనుండి వారు సంతకాలు సేకరించి పంపనున్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ కనీసవేతనాలు చెల్లించాలని, సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్లను ఆమోదించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్‌బాబు,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, సోమశిల ప్రాజెక్టు సబ్‌డివిజన్1 ఏయియి వి.పరమేశ్వరరెడ్డిలు కోరారు. శుక్రవారం వారు మహిమలూరు సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టునుండి నీటి విడుదల గురించి వివరించారు. నీటిలభ్యతను బట్టి నాటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. వరిసాగు రైతులు సాగునీటి లభ్యత తక్కువగా ఉన్న విషయాన్ని గమనించి గుర్తించాలని, తదనుగుణంగా నీటిని వాడుకోవాలని కోరారు. స్వల్పకాలిక వరిపంట సాగుచేసుకోవాలని సూచించారు. విత్తనాలను నేరుగా చల్లే విధానం అలవరుచుకోవాలన్నారు. వరిసాగులో నీటియాజమాన్యం, సస్యరక్షణ గురించి వారు రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మహిమలూరు సర్పంచ్ పి.చంద్రశేఖర్, ఎంపియివో షేక్ నవాజ్, విఆర్వో ఎస్.కృష్ణయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మా తండ్రి డెత్ సర్టిఫికెట్ ఇవ్వండి

### బాధితుడు: పోతిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్** ఉమ్మడి నెల్లూరు జిల్లా చిట్టమూరు మండలం, గుణ పాడు గ్రామ కాపురస్తుడు పోతిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తన తండ్రి పోతిరెడ్డి రామిరెడ్డి కి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం చాలా ప్రమాదం గుర్తుపెట్టుకోండి మంజూరు చేయాలని నెల్లూరు ప్రెస్ క్లబ్ నందు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్నతనం నుంచి తన అమ్మమ్మ ఊరు గుణపాడు నందు కాపురం ఉంటున్నట్లు, తన తండ్రికి తాను ఏకైక సంతానమని పేర్కొన్నారు. తండ్రి పోతిరెడ్డి రామిరెడ్డి జూలై 1వ తేదీ 2004లో మరణించారని ఆయన మరణ ధ్రువ పత్రం కొరకు 25.08.2020 నుండి మనుబోలు తాసిల్దార్ కార్యాలయానికి పలు దఫాలు అర్జీ ఇచ్చినప్పటికీ పట్టించుకోవటం లేదన్నారు. తన తండ్రి తాలూకు నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామమందు య 3.39 సెంట్ల భూమి తన దాయాదులు అనుభవిస్తున్నారని తెలిపారు. ఇదేంటని ప్రశ్నిస్తే ఆ భూమి తనదని గుంజులు కొడితే చంపేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పంది తన తండ్రి మరణ ధ్రువ పత్రం, తండ్రి తాలూకు ఆస్తిని అప్పగించాలని కోరారు. కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు

## 24 గంటలు విద్యుత్ సరఫరా అందించాలి

### - టెక్నికల్ డైరెక్టర్ సుబ్బరాజు





**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పీడిసియల్) డైరెక్టర్ టెక్నికల్ యన్.వి.ఎస్.సుబ్బరాజు కోవూరు డివిజన్ అధికారులతో కోవూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఛాంబర్ లో రివ్యూ మీటింగ్ జరపడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులతో జరిపిన రివ్యూ మీటింగ్ పై సుబ్బరాజు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను 24 గంటలు అందించేలా చూడాలని తెలిపారు మరియు 33 కెవి లైన్స్, 11 కే వి లైన్స్ పెట్రోలింగ్ రెగ్యులర్ గా చేస్తూ ఉండాలని ఈ పెట్రోలింగ్ చేసినందు వల్ల మనకు లోపాలు వెంటనే తెలుస్తాయని తద్వారా మనం వెంటనే రెక్టిఫై చేసుకునే దానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరిండెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సునీల్, శీనయ్య, సతీష్ ,వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ అబీదా , అసిస్టెంట్ ఇంజనీర్ టెక్నికల్ మొహాభత్ సింగ్ తేజ శృతి, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు .

# మేము జగనన్న సైన్యం.మీకు తోడుగా ఉంటాం.

### మేరుగ మురళీధర్ కు శుభాకాంక్షలు

### తెలిపిన చిట్టమూరు నాయకులు.

**చిట్టమూరు మేజర్ న్యూస్**మేము జగనన్న సైన్యం,మీకు తోడుగా ఉంటాం. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చిట్టమూరు మండల నాయకులు పలువురు మేరుగ మురళీధర్ కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారువైకాపా గూడూరు అభ్యర్థిగా మేరుగ మురళి ఎన్నిక కావడంతో శుక్రవారం గూడూరులో చిట్టమూరు మండల నాయకులు పలువురు ఆయన కలుసుకుని అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు. చిట్టమూరు మండల ఉపాధ్యక్షులు బద్దిగ వెంకట రమణయ్య,కోఆప్షన్ సభ్యులు ఎస్కే మస్తాన్ సాహెబ్,యువ నాయకులు ఆశా



శీనయ్య,గిరిరెడ్డి, తీపలపూడి మణికంత, చిట్టమురు సోషల్ మీడియా కో కన్వీనర్ బత్తల అశోక్ లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# సంతూరు సోప్స్ ఆధ్వర్యంలో మల్లాంలో ముగ్గుల పోటీలు.



విజేతలకు బహుమతులు పంపిణీ.

**చిట్టమూరు మేజర్ న్యూస్**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విప్రో సంతూరు సబ్బుల కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం చిట్టమూరు మండలం మల్లాంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

కంపెనీ సేల్స్ ఆఫీసర్ రసూల్,కోట పట్టణానికి చెందిన డిస్ట్రిబ్యూటర్ వంశీలు స్థానిక మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ముగ్గులు పోటీల్లో పాల్గొన్నారు.పోటీల్లో మొదటి బహుమతి మౌనిక సాదించగా,రెండో, మూడో బహుమతులను కల్పన,రాజ్యలక్ష్మి లు చేజిక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన దువ్వూరు ప్రకాష్ రెడ్డి,దర్శి రత్నయ్య,నెలవల్లి సుధాకర్,జలంధర్ లు చేతులు మీదుగా గెలుపొందిన వారికి

ట్రాలీ బ్యాగ్,కుక్కర్,హాట్ బాక్సులను బహుమతులుగా పంపిణీ చేశారు.

# అంబేద్కర్ చేసిన సేవలను రాబోయే తరాలు తెలుసుకోవాలి

### .... జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలు గురించి రాబోయే తరాలు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 19న విజయవాడలో సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా జన్ భగీరధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నగరంలోని వి ఆర్ సి సెంటర్ నుండి గాంధీ విగ్రహం వరకు ఏర్పాటుచేసిన మానవహారం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

తొలుత నగర మేయర్ పొట్లూరి స్రవంతి, జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు వెంటరాగా జడ్పీ చైర్ పర్సన్ విఆర్సి కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జై భీమ్ నినాదాలతో వి ఆర్ సి సెంటర్ మార్మోగింది. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యువత పెద్ద ఎత్తున పాల్గొన్న మానవహారం చూపరులను ఆకట్టుకుంది. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ అరుణమ్మ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఈనెల 19న విజయవాడలో సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరిస్తున్నారన్నారు. ఇటువంటి మానవహారాలు ఏర్పాటు చేయడం వలన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణం ద్వారా భారత జాతికి అందించిన సేవలు గురించి రాబోయే తరాలు, యువత తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని రాష్ట్ర నలువైపులా వ్యాపించే విధంగా విజయవాడలో సామాజిక న్యాయ మహా శిల్పం ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తమ ధన్యవాదాలన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సందర్భంగా ఈనెల 8 నుండి 19 వరకు జన్ భగీరధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంబేద్కర్ జీవిత పాఠాలు అందరూ తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం కాంతులీనుతున్నదన్నారు. ఆదేశిక సూత్రాలు ద్వారా లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సొంతమన్నారు. ప్రజలచే, ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల ద్వారా రాజ్యాంగాన్ని అమలు చేసుకోగలిగిన గొప్ప స్ఫూర్తి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పెద్ద ఎత్తున యువతీ యువకులు పాల్గొన్నారు.

# రోడ్డుపై వాహనాలు నిలిపి ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు...

### పొదలకూరు సీ.ఐ రాం బాబు..

### పట్టణంలోని పలువురు దుకాణలకు కౌన్సిలింగ్..

**పొదలకూరు మేజర్ న్యూస్..** ఇటీవల కాలంలో పొదలకూరు మెయిన్ రోడ్డు పై పలువురు దుకాణదారులు రోడ్డువైపు చొచ్చుకు ముందుకు రావడం, రోడ్డుపైనే అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేయడం గమనించిన పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం బాబు గురువారం ఆయా దుకాణదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గురువారం పొదలకూరు పోలీస్ స్టేషన్ నుంచి సంఘం రోడ్డు కూడలి వరకు నడుచుకుంటూ మెయిన్ రోడ్డు దుకాణాల ముందు నిలిపి ఉన్న వాహనదారులకు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించద్దన్నారు. ప్రధాన రహదారికి టచ్ కాకుండా లోపలవైపు వాహనాలు పార్కింగ్ చేయాలని సూచించారు. ప్రతి అంగడిని తిరుగుతూ ఇదే పద్ధతిని రేపటి నుంచి కొనసాగించాలని చెప్పారు. ప్రజలు ఎవరికివారు స్వచ్ఛందగా ఈ నియమం పాటిస్తే పాటి ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పూర్తిస్థాయిలో మెరుగుపడుతుందన్నారు. సి.ఐ వెంట ఎస్సై మస్తానయ్య, ఏఎస్సై, కానిస్టేబుల్స్ ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**కొండాపురం మేజర్ న్యూస్:::** ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని పలు శాఖల అధికారులు ప్రజలను కోరారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సాయిపేట సచివాలయంలో సర్పంచ్ పాలకీర్తి కోటేశ్వరమ్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యం, త్రాగునీరు, ఉపాధి హామీ పథకం, రోడ్లు , వెలుగు పథకం, విద్య, ఉజ్వల తదితర పథకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను గురించి, సౌకర్యాల గురించి ప్రజలకు వివరించారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయా శాఖల అధికారులు ప్రజలకు సూచించారు. సందర్భంగా పంచాయితీ కార్యదర్శి చెన్నకేశవులు, పంచాయితీ రాజ్ ఏ ఈ శ్రీనివాసులు, ఆర్ డబ్లుయు ఎస్ ఏ ఈ జిలానీ, వెలుగు ఏ పి ఎం మనోహర్, బి జె పి మండల అధ్యక్షుడు మాలేపాటి మల్లికార్జున, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, ఉపాధి హామీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. కాలెండర్ ను ఆవిష్కరించారు. వైద్య శిభిరం నిర్వహించారు.

# అందరివాడు,అజాత శత్రువు మేరుగ మురళీధర్.

## విజయం తథ్యం. మురళీధర్ కు శుభాకాంక్షలు తెలిపిన సోమరాజుపల్లి రాఘవేంద్రరావు.



**చిట్టమూరు మేజర్ న్యూస్** అజాతశత్రువు,అందరివాడు, వైకాపా పటిష్టతకు పనిచేసినమేరుగ మురళీధర్ విజయం తథ్యమని వైకాపా చిట్టమూరు మండల సీనియర్ నాయకులు సోమరాజుపల్లి రాఘవేంద్రరావు అన్నారు.వైకాపా గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరుగ మురళీధర్ ను ఎంపిక చేయడంపై అభినందనలు తెలియజేసి,శుక్రవారం గూడూరులోని ఆయన నివాసంలో కలుసుకుని పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. మురళీధర్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన సోమరాజుపల్లి రాఘవేందర్ రావు (చిట్టిబాబు), కోగిలి ఉపసర్పంచ్ మహేంద్రాలు 2024 ఎన్నికల్లో సమన్వయంతో,క్రియాశీలకంగా మురళీధర్ విజయానికి పని చేస్తామని మేజర్ న్యూస్ కు తెలిపారు.

# సరైన వ్యక్తి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి





**వింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సరైన వ్యక్తిగా ఉన్నత విద్యావంతుడు వినయ శీలి వివేకవంతుడు అయినా డాక్టర్ మూలా వెంకటరమణారెడ్డి సరైన వ్యక్తి అని ప్రజలు భావిస్తున్నారు ఆయన గత కొంతకాలం నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నం చేశారు ప్రతి గ్రామంలో ప్రతి పౌరుణ్ణి కలుస్తూ ప్రభుత్వం పట్ల అభిమానం పెరిగేలా కృషి చేశారు దాదాపు 400 గ్రామాలలో పర్యటించి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి ఉన్నత విద్యావంతుడు సంస్కారవంతుడైన వ్యక్తి ఉన్నట్లయితే సాధ్యమవుతుందని తెలియజేస్తూ వచ్చారు ప్రజలకు ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని కలిగిస్తూ తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు తనకు నియోజకవర్గ ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చినట్లయితే విజయాన్ని చేకూరుస్తానని భరోసా ఇస్తూ ఆయన తన సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు గత కొంతకాలంగా ఆయన స్తబ్దతగా ఉంటూ నిరంతరం ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రస్తుతం తిరిగి ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు తన ప్రణాళిక ప్రకారం నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల గ్రామాలను సందర్శిస్తూ వారిలో పార్టీ పట్ల అభిమానాన్ని కలిగిస్తూ ముందుకు కదలాలని ఆలోచనతో ఉన్నారు ఆయన ధ్యాస శ్వాస అంతా ప్రజలపై వారి సంక్షేమంపై ఉన్నట్లు ఆయన ఆలోచనగా ఉంది వెంకటరమణారెడ్డి తను స్వయంగా సంపాదించుకుంటున్న దానిని కూడా వదులుకొని ప్రజల కోసం ప్రజల మధ్యకు రావాలని రాజకీయ ప్రవేశం చేస్తున్నట్లు ఆయన ఉద్దేశంగా ఉంది ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయనకు ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చినట్లయితే ఆయన గెలుపుకు కృషి చేస్తామని ప్రజలు మద్దతు తెలుపుతున్నట్లు ఆయన తెలియజేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి ఆయన స్థితిగతులను పరిశీలించి తన ఆశీస్సులతో టిక్కెట్ లభించినట్లయితే నిరంతర శ్రమతో శాయశక్తుల కృషి చేస్తూ వైసీపీ జెండాను ఉదయగిరి కోటపై ఎగిరించగలనని ధీమాతో ఉన్నారు ఆయన ఆశయం ఆశ ఫలించాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు

## అమరావతి లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

## స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం...



**పొదలకూరు మేజర్ న్యూస్..** :పట్టణంలోని అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు....ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ కె.సురేష్ మాట్లాడుతూ రామకృష్ణ పరమహంసకి ప్రియశిష్యుడని వేదాంత,యోగ, తత్వ శాస్త్రములో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాత ఆద్యాత్మిక నాయకుడని, భారతదేశ చరిత్రలోనే ఒక ప్రముఖ వ్యక్తని భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్ లలో యోగ,వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, తెలియజేసాడని, హిందూ మాత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశారని తెలియజేసారు....స్వామీజీ ఉపన్యాసలకు ఎంతోమంది శిష్యులు అయ్యారని తెలిపారు.నరేంద్రుడు యువతకు లేండి,మేల్కొనండి మరియు గమ్యం చేరేదాకా ఆగవద్దు అని దిశా నిర్దేశం చేశారని తెలిపారు... కావున యువకులందరూ నరేంద్రుడిని ఆదర్శంగా తీసుకుని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు....

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల ప్రజలకు అధికారులకు తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు తెలుగుదేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ వింజమూరు మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు

## వాటర్ ప్లాంట్ మంజూరుకు విపిఆర్ హామీ



**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని గండిపాళెం బీసీ కాలనీలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి. ప్రభాకరరెడ్డి హామి ఇచ్చారు. ఆయన శుక్రవారం వరికుంటపాడు మండలం ఎన్ బి కాలనీలో వాటర్ ప్లాంట్ను ప్రారంభించి ఉదయగిరిమండలం కుర్రపల్లె వెళ్తున్నారు. గండపాలెం బస్టాండ్ సెంబరులో జీఎంకె ట్రస్ట్అధినేత, వైస్ఎంపి పీ గుంటుపల్లి. మాలకొండయ్య చౌదరి, మాజీ ఎంపిటిసి పాములరమణయ్యలు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. ఈసందర్భంగారు గ్రామ బీసీ కాలనీలోని తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయనస్పందించి కాలనీలో తమ ఫౌండేషన్ తరుపున వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సీఎంగా జగన్మో హన్రెడ్డిని, ఎంపీగా తనను ఎమ్మెల్యేగా మే కపాటి రాజగోపాల్రెడ్డిని గె లిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి. కల్పన, పోలీసు హౌసింగ్ బోర్డు చైర్మన్ ఎం. చిరంజీవిరెడ్డి, పరిశీలకు ధనుంజయరెడ్డి, మాజీ జడ్పీటీసీ డి.గురవారెడ్డి, మాజీ ఎంపీటీస్ ఏ.వెంకటేశ్వర్లు, స్థానికనాయకులు పా ల్గొన్నారు.

## మనంగా ప్రియాంక జన్మదిన వేడుకలు



**ఉదయగిరి మేజర్ న్యూస్** స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణలో శు క్రవారం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దుద్దుకూరు రమేష్ నా యుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రియాంకగాంధీ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఫలితం కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఆ ఎన్నికల్లో నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా దేవకు మార్ రెడ్డి ఉదయగిన ఎమ్మెల్యే అభ్యర్థిగాతాను పోటీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్. బాల య్య నాయకులు కానాల హజరత్. తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని జీవిత చరిత్ర తెలుసుకోండి..



సంగం.మేజర్ న్యూస్. ప్రతి ఒక్కరూ స్వామి వివేకనంద జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మండల ఎం ఈ ఓ లు జానకిరామ్,మల్లయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంగం లోని వికాస్ ప్రైవేటు పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా శు క్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు జానకిరామ్ ,మల్లయ్య పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుని జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు తప్పనిసరిగా స్వామి వివేకానందుని ఆశయాలను కొనసాగించాలని సూచించారు.అనంతరం వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సురేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దశయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే జైలుకే..



**ఎస్.ఐ.నాగార్జున రెడ్డి..**

సంగం.మేజర్ న్యూస్. మండలంలో కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యానేరం, ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్.ఐ నాగార్జున రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించడం, పందాలలో పాల్గొనటం చట్టరీత్యా నేరమన్నారు. ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 సెక్షన్-10, జంతుహింస నివారణ చట్టం-1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందాలను నిషేధించడం జరిగిందన్నారు. ఈ చట్టాలను ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని,జైలుకు పంపుతామని హెచ్చరించారు. కోడి పందాలను నివారించేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. చట్టంలోని అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో కోడి పందాలు జరక్కుండా చర్యలు తీసుకుంటున్నట్లు, పోలీస్ నిఘా ఉందని ఆయన తెలిపారు. కోళ్లకు కత్తులు కట్టిన నేరమన్నారు. గ్రామాల్లో ఏమైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే తన ఫోన్ నెంబర్కు, ల్యాండ్ ఫోన్ కైనా, సమాచారం అందించాలని ఆయన కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచి, కోడిపందాల నిరహులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. సంక్రాంతి పండుగను ఆనందంగా మండల ప్రజలు జరుపుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన వేమిరెడ్డి, మేకపాటి

ఉదయగిరి మేజర్ న్యూస్. ఉదయగిరి మండలం, శకునాలపల్లి పంచాయతీ సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో కుర్రపల్లి గ్రామం లో %వూ=% ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వి. పి. ఆర్ అమృత దార వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన %వూ=% ఫౌండేషన్ అధినేత రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఉదయగిరి నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభిచడం జరిగింది.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కు కుర్రపల్లి గ్రామ ప్రజలు ప్రతేక కృతజ్ఞతలు తెలియజేస్యారు.ఈ కార్యక్రమం లో ఉదయగిరి నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,జడ్పీటీసీ లు ఎంపీపీ లు , మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీటీసీ లు, సర్పంచ్ లు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు దోహదపడాలి: వైకాపా సీనియర్ నాయకులు ఎస్ కె అబ్దుల్ రషీద్.



**నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన వక్ఫ్ బోర్డు**

**తిరుపతి జిల్లా డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్.**

చిట్టమూరు మేజర్ న్యూస్సమాజంలో మార్పుకు,ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు దోహదపడాలని వైకాపా సీనియర్ నాయకులు ఎస్ కె అబ్దుల్ రషీద్ కోరారు.శుక్రవారం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభాలు పత్రికలేనన్నారు.పత్రికలు లేని సమాజాన్ని ఊహించ లేమన్న వారు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళను కదిలించేలా ఉండాలన్నారు.పత్రికల పాత్ర వెలకట్ట లేనివని,విలువలతో కూడిన జర్నలిజం సమాజంలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు ఎస్ కె రహంతుల్లా,కట్టుబోయిన జయచంద్రయ్య యాదవ్,టి సురేష్ బాబు,కోగిలి సచివాలయ కన్వీనర్ ఎస్ కె ఖాదర్ వల్లి,బాలకృష్ణయ్యలు పాల్గొన్నారు.

## గెస్ట్ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఉదయగిరిమేజర్ న్యూస్.మండలంలోని గండిపాళెం గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పుష్పరాజ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధించేందుకు పీజీటీ జీవశాస్త్రం, భౌతికశాస్త్రం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 19వ తేదీలోపు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఎంపిక విధానం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 8712625047 అనే నెం సంప్రదించాలని ఆయన కోరారు.

## విజేత జట్టుకు అభినందనలు.



ఉదయగిరి మేజర్ న్యూస్.స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా మం లస్థాయిలో పోటీల్లో శుక్రవారం జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో ఉదయగిరి-1, ఉదయగిరి-3 రరెండు జట్లు తలపడ్డాయి. హెూరాహెూరీగా సాగిన ఈ పోటీల్లో ఉదయగిరి-3 జట్టు విజేతగా నిలిచింది. వారిని తహసీల్దారు సానా శ్రీనివాసులరెడ్డి, ఎంపిడివో ఈశ్వరమ్మ, ఎంఈవో తోట శ్రీనివాసులు, క్రీడల కోఆర్డినేటర్ జీడీ సురేష్ బాబులు అభినందించారు. ఆట ప్రారంభంలో స్వల్ప వివాదం ఏర్పడినప్పటికి అధికారుల జోక్యంతో సద్దుమణిగి క్రీడలు య ద విధిగా కొనసాగాయి విజేత జట్టు బస్టాండ్ సెంటర్లో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో సత్తాచాటిన చెంబేడు చావాలి



పెళ్లకూరు మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటిల్లో చెంబేడు, చావాలి యువత తమ సత్తా చాటి చూపించారు.మండల స్థాయి క్రీడలు పోటీల్లో క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో బంగారమ్మ పేట చావలి జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో చావాలి క్రికెట్ జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది.మొదటిగా బ్యాటింగ్ చేసిన బంగారమ్మ పేట క్రికెట్ జట్టు 10 ఓవర్లలో 48 పరుగులు చేసి తొమ్మిది వికెట్లు నష్టపోయింది తరువాత బ్యాటింగ్ దిగిన చావాలి క్రికెట్ జట్టు కేవలం 5 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే నష్టపోయి 52 పరుగులతో విజయం సాధించింది.అదేవిదంగా మండల స్థాయి క్రీడలు పోటీల్లో జరిగిన శిరసనంబేడు మరియు చెంబేడు మధ్య జరిగిన కబడ్డీ ఫైనల్ మ్యాచ్లో చెంబెడు కబడ్డి జట్టు విజయం సాధించింది.దీంతో ఇరువురు జట్లను మండల వైసీపీ కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం అభినందించారు.మండలం స్థాయిలో ఏ విధంగా రాణించారో నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయి లో కూడ రాణించాలని తెలిపారు.ఇప్పటివరకు మండల స్థాయి జరిగిన క్రీడా పోటిల్లో క్రికెట్, కబడ్డీ పోటిల్లో గెలుపొందిన వారు తెలియగా .మిగతా కోకో వాలీబాల్ బ్యాట్మింటన్ క్రీడా పోటిల్లో విజేతలు ఎవరో తెలియాల్సి ఉంది.

# యువతకు మార్గదర్శి స్వామీ వివేకానంద.



రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం.

**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలోస్వామీ వివేకానంద చూపిన మార్గంలో యువత పయనించాలని, నిస్వార్థంగా సేవలందించడానికి ముందుకు రావాలని రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు . స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా, శుక్రవారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి యువజనోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, జాతీయ యువజన దినోత్సవాలలో భాగంగా వారం రోజులపాటు గ్రామీణ ప్రాంతాల యువతతో అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. వారంలో 500 మంది క్రొత్త రక్తదాతలను సమీకరిస్తామని, ప్రతిభ ఉన్న యువతను గుర్తించి సత్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ పి జి సెంటర్ అధ్యాపకురాలు డాక్టర్ మీసాల సుశీలను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన రక్తదాన కార్యక్రమంలో జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ ఏ వి హనుమకుమార్ 61వ సారి, సోమనాథ్ 9వ సారి, బాలసాయి 7వ సారి రక్తదానం చేయగా వారిని రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ భాద్యులు దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసంన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, కె హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, పల్లకి లోకేశ్వరరెడ్డి, పసుపులేటి సాయికుమార్, బి యస్ ప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కూడా కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్త సమ్మె 32వ రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు ఎర్ర చీరలు కట్టుకొని నల్ల రిబ్బన్లను కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈరోజు శిబిరం వద్దకు యూటీఎఫ్ నాయకులు జనవిజ్ఞాన వేదిక నాయకులు వచ్చే తమ మద్దతును తెలియజేశారు. అనంతరం సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ, అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు రాష్ట్రంలో 32 రోజులుగా సమ్మె కొనసాగుతున్నదని ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నదని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అవుతున్నదని ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని అంగనవాడీలు కోరుతున్నారని కనీస వేతనం 26000 అమలు చేయాలని మరియు గ్రాడ్యుటి, పెన్షన్ విధానం అమలు చేయాలని న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నారని అయినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ ఉన్నదని అందువలన అంగన్వాడీల పోరాటం రోజురోజుకు ఉధృతమవుతున్నదని అన్ని వీరు పోరాటానికి రాజకీయ పార్టీలు కూడామద్దతుగా ఆందోళన చేయటానికి ముందుకొస్తున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నాలుగో విడత జరిగే ప్రభుత్వ చర్చలలో



అంగన్వాడి ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అలా జరగని పక్షంలో సమ్మె కొనసాగుతున్నదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి మాల్యాద్రి యుటిఎఫ్ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు మాధవరావు జన విజ్ఞాన వేదిక నాయకులు పి.జానకిరావుతో పాటు యూనియన్ నాయకులు అంగన్వాడి టీచర్లు హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తన తండ్రి ఇచ్చిన భూమిలో స్టేడియం ఏర్పాటు కావడం సంతోషకరం..

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..

**పొదలకూరు మేజర్ న్యూస్..**మండలంలోని తోడేరు గ్రామంలో తన తండ్రి ఇచ్చిన భూమిలో స్టేడియం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ 1999లో ఈ ప్రాంతానికి శాసనసభ్యునిగా గెలిపించటానికి తనకు ఓటు వేయమని కోరడానికి వచ్చినప్పుడు, స్థానికులు కొందరు స్టేడియం నిర్మించాలని కోరారని తెలిపారు. ఈ స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వం నిధులు ఇస్తామన్నా.. కొందరు నిధులు రాకుండా అడ్డుపడ్డారని పేర్కొన్నారు. దీంతో స్టేడియం నిర్మాణం నిలిచిపోయిందన్నారు. మళ్లీ తమ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత పనులపై దృష్టి సారించామని చెప్పారు. ఎంపీ నిధులు, జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధులు కలిపి కోటి 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణాన్ని పూర్తి చేశామని తెలిపారు. స్టేడియం నిర్మాణానికి స్థలం సేకరించి ఇచ్చిన తన తండ్రి కాకాణి రమణారెడ్డి పేరు పెట్టేందుకు తీర్మానించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. స్టేడియం ఉండే ప్రాంతం తోడేరు పంచాయతీ పరిధిలోకి వస్తుందన్నారు. ఈ పంచాయతీలో ఇప్పటివరకు 17 కోట్ల రూపాయల వ్యయంతో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. తమ కుటుంబం ల్యాండ్ సీలింగ్ లో 50 ఎకరాలను ఇచ్చిందని చెప్పారు. తమ కుటుంబం స్థలం ఇచ్చిన ప్రాంతంలోనే స్టేడియం ఏర్పాటు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రస్తుతం పొదలకూరులో ఉన్న జగ్జీవన్ రామ్ భవన్, అంబేద్కర్ భవన్, జ్యోతిరావు పూలే భవన్, షాదీ మంజల్ లు తమ తండ్రి ఇచ్చిన భూముల్లోనే నిర్మించినట్లు తెలిపారు. క్రీడాకారులు ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు క్రీడా మైదానాలు ఎంతో అవసరమని, ఈ స్టేడియం నిర్మాణంతో దశాబ్దాల కల నెరవేరిందన్నారు. స్టేడియంలో 30 లక్షల రూపాయల వ్యయంతో వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే స్టేడియం లో మౌలిక వసతుల కల్పన, ఇండోర్ స్టేడియం ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులకు రూ. 1.93 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా





స్పందించినట్లు చెప్పారు. క్రీడా పరికరాలు, శాశ్వతంగా సిబ్బంది ఏర్పాటు, శిక్షణ మొదలైన అంశాలపై దృష్టి సారించామన్నారు. త్వరలోనే ఈ మైదానం అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. క్రీడల్లో సత్తా చాటిన క్రీడాకారులకు ప్రభుత్వాలు నజరానాలు, ప్రోత్సాహకాలు అందిస్తాయని, క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించి మంచి పేరుతీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలను మంత్రి ప్రారంభించారు. తొలుత జాతీయస్థాయిలో క్యాలం, రగ్బీ క్రీడల్లో ప్రతిభ చూపిన పొదలకూరుకు చెందిన నవీన్ కుమార్, ఝాన్సీ క్రీడాకారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నిర్మలమ్మ, ఎంపిడీవో నగేష్ కుమారి, పి ఆర్ జేఈ సుధాకర్, తాసిల్దార్ వీర వసంత కుమార్, డిఎస్డిఓ యతిరాజ్,సూపరింటెండెంట్ విజయ్ కుమార్, స్టేడియం ఇన్చార్జి గురు ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో పసుపులేటి సుగుణమ్మ.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోని 18 వ వార్డులో సంక్రాంతి పండుగా సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. పసుపులేటి సుగుణమ్మ. పోటీకి వచ్చిన మహిళలతో ఆప్యాయంగా పలకరిస్తూ మాట్లాడుతూ, వచ్చిన ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలందరూ వారి కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ ఏడాది కావలి నియోజకవర్గం లో పాడిపంటలు సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా పసుపులేటి సుగుణమ్మ వద్దకు మహిళలంతా వచ్చి ఆప్యాయంగా పలకరించారు. పసుపులేటి కుటుంబం నిస్వార్థంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను వారుఅభినందించారు. పసుపులేటి వెంటే తామంతా ఉంటామంటూ హామీ ఇచ్చారు. అనంతరం ముగ్గులు పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు.

# ఎమ్మెల్సీ పర్వతరెడ్డికి ఎంపీ ఆదాల పరామర్శ



**నెల్లూరు,మేజర్న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తూర్పు రాయలసీమ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని శుక్రవారం సాయంత్రం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి నివాసానికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చేరుకుని ఆయనను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును, ట్రీట్మెంట్ తీసుకున్న విధానాన్ని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. త్వరగ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏయంసీ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, స్వర్ణ వెంకయ్య, జీవి ప్రసాద్, మల్లు సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, తాళ్లూరు అవినాష్, నాయకులు యాకసిరి శరత్ చంద్ర, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, ముడియాల రామిరెడ్డి, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మొయిల్లా సురేష్ రెడ్డి, కొండా సాయిరెడ్డి, వై శ్రీనివాసులురెడ్డి, బెల్లంకొండ వెంకయ్య తదితరులు ఉన్నారు.